## లంచగొండుల వివరాలు ఎసిబికి తెలపండి

ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు, లంచగొండితనానికి పాల్పడుతున్నట్లు ఎలాంటి సమాచారమున్నా అవినీతి నిరోధక శాఖకు తెలయజేయ వలసిందిగా ఎసిబి డైరెక్టర్ జనరల్ ప్రజలను కోరారు. సమాచారం అలందించిన వారుపేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని ఒక ప్రకటనలో తెలిపారు.

**వివరాలకు:**

డైరెక్టర్ జనరల్, అవినీతి నిరోధక శాఖ,
మొజంజాహి మార్కెట్ రోడ్, హైద్రాబాద్ -500 001
ఫోన్: (040) 2475132,



# దేశ టైమ్స్

DESHA TIMES
TELUGU DAILY

తెలుగు దినపత్రిక


## మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ

న్యూఢిల్లీ: మహిళా రిజర్వేషన్ బిల్లు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మద్దతుగానే ఉందని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. ఈ విషయంలో అఖిలపక్ష భేటీ నిర్వహించాలని ఇప్పటికే లేఖ రాశామని పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వానికి, ఛైర్మన్ కు లేఖ రాశానని గుర్తుచేశారు. ఈ విషయంలో రాజకీయం చేయడం మంచిది కాదని హితవు పలికారు. ఈ విషయాన్ని ఇంకా పొడిగించడం మంచిది కాదన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యాక చర్చ పెట్టండి.. అన్ని పక్షాలు పూర్తి మద్దతిస్తాయని సూచించారు. రాజ్యసభలో అమరావతి బిల్లు ప్రవేశపెడుతున్న సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ విషయం ఏం చేశారని మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు.


నల్లగొండ | సంపుటి:16 | సంచిక:78 | ఎడిటర్: సయ్యద్ పాష | 03-04-2026 శుక్రవారము | పేజీలు :8 | వెల:1/-


# రాష్ట్రంలో కొత్తగా 2లక్షల మందికి పెన్షన్లు



చిట్యాల: ప్రజా సం క్షే మంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గత నెల 30న రాష్ట్ర బడ్జెట్‌ను ఆ మోదించుకున్న విషయం తెలిసిందేనని, రాష్ట్రంలో కొత్తగా 2లక్షల మందికి పెన్షన్లు మం జూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అలాగే నియోజకవర్గానికి 3 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్ష ల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వె ల్లడించారు. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యా చరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రా మ సభలు ప్రారంభమయ్యాయి. గురు వారం నల్గొండ జిల్లా చిట్యాల మం డలం ఊరుమడ్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ భానుశ్రీ అధ్యక్షతన నిర్వ హించిన గ్రామసభకు రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తాసుఖేందర్ రె డ్డి, ప్రభుత్వ విప్, నకిరే కల్ శాసన సభ్యులు వేముల వీరేశం, జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ లు హాజరయ్యారు. గ్రామసభలో రాష్ట్ర శాసన మండ లి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో99 రోజుల ప్ర జాపాలన- ప్రగతి ప్రణాళిక సం ద ర్భంగా గత రెం డు సంవత్సరాల లో ప్రభుత్వం చేసిన అభి వృద్ధి, సంక్షేమ ప థకాల లబ్ధిని ప్రజలకు వివ రి స్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. ఈ విడతన ఇదివరకే బేస్మెంట్ వేసుకున్న వారికి, పిల్లర్లు వేసుకున్న వారికి కూ డా ఇంది రమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ప్ర భుత్వం నిర్ణ యించినట్లు వెల్లడించారు. విద్యాభివృద్ధి లో భా గంగా నియోజకవర్గా నికి ఒక తెలంగాణ మోడల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఉరుమడ్ల గ్రామం లో తెలం గాణ మోడల్ స్కూల్ ఏర్పా టుకు అవసరమైన మౌలిక సదుపా యాలు, సీసీ రహదారులు అ న్ని సౌకర్యాలు ఉన్నందున మోడల్ స్కూలును ఏర్పాటు చేయా లని ప్రభుత్వ విప్ వే ముల వీరేశంతో కోరారు. ఉరుమడ్ల గ్రామాన్ని అన్నిరకాలుగా అభి వృద్ధి చేసేందుకు చ ర్యలు తీ సుకుంటున్నామని, సీసీ రోడ్లు, క మ్యూనిటీ హాల్స్ నిర్మిం చామని, రెండు అంగన్వాడీ భవనాలు పూర్తి చేశామ ని, రెండున్నర కోట్ల రూపాయలతో చెరువును పటిష్టం చేశా మని, రెండుకోట్ల రూపాయ లతో గ్రామానికి బీటీ రహదారి మంజూ రు అయిందని, ప్రభుత్వం ఏర్పా టు చేసిన ప్రభు త్వ సంస్థలను, సౌ కర్యాలను ప్రజలు సద్విని యోగం చేసు కోవాలని కోరారు. రానున్న సంవత్సర కాలంలో ప్రజలకు సంబంధిం చి మిగిలిపోయిన సమస్యలన్నీ పరిష్కరి స్తామన్నారు. గతంలో గ్రామం లో 11మంది ఎస్సీలకు భూము లు ఇవ్వడం జరిగిందని, అయితే దారిలేనం దున ప్రత్యా మ్నాయంగా మరో భూమిని కేటాయించడం జరిగిందని త్వ రితగతిన మాభూమిని లబ్ధిదారులకు ఇప్పించే ఏర్పాటు చే యాలని జిల్లా కలెక్టర్ తో కోరారు. ప్రభుత్వ విప్,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మా ట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గడచిన 2 సం వత్సరాలుగా క్లిష్ట పరిస్థితులను ఎ దుర్కొంటూ ప్రజల అభివృద్ధి, సం క్షేమానికి వివిధ రకాల కార్యక్రమా లు అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్, 500 రూపాయలకే సిలిండర్, సన్న బియ్యం, తది తర పథకాలను 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని తెలి పారు. ఇంకా చాలామంది అర్హులైన వారికి రేషన్ కార్డులు రావాల్సి ఉందని, వాటిని కూడా ప్రభు త్వం మంజూ రు చే యడం జరుగుతుం దని తెలిపారు. ప్ర జాపాలన- ప్రగతి ప్ర ణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఆయన కోరారు. ఉరు మడ్ల గ్రామం లో చెరువులు, రహదారులు అ న్నింటిని అభివృద్ధి చేసుకోవడం జ రిగిందని, ఉరుమడ్ల గ్రామ అభివృ ద్ధిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నార న్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లా డుతూ ప్రజాపాలన -ప్రగతి ప్ర ణా ళికలో భాగంగా మార్చి 6న ప్రారంభమైన కార్యక్రమం మార్చి 15 వర కు పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ జరి గిందని, అన్ని ప్రభుత్వ కార్యాల యాలలో వివిధ పథకాల కింద ల బ్ధిదారుల వివరాలను సేకరించడం జరిగిందన్నారు.

## రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి..

# రూ.5 లక్షల బీమా పథకం



మహబూబ్ నగర్ : రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి రూ 5 లక్షల బీమా పథకం అమలు చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం పాత పాలమూరులోని 10 వ డివిజన్ లో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంబెడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేసిన అభి వృద్ధి వ నులను ప్ర జలకు వివరించడంతో పాటు వారి సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తాము కృతనిశ్చయంతో ఉన్నామని తెలిపారు. పేద, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు భరోసా కలుగుతుందని చెప్పారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తూ, కుటుంబం లోని ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో భాగంగా నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. పెన్షన్లు అందని అర్హులైన వారికి కూడా త్వరలో మంజూరు చేయనున్నట్లు తెలిపారు. పేదలకు సొంతింటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. నగరంలోని పాత పాలమూరు ప్రాంత అభివృద్ధి కోసం దశలవారీగా పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్లు, రోడ్లు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు తమ సమస్యలను తమ కార్పొరేటర్ ద్వారా తెలియజేస్తే వెంటనే పరిష్కరించేం దుకు తగు చర్యలు తీసుకుం టామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం డివిజన్ లోని మహిళలకు ఆయన ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , నగర మేయర్ గుమ్మాల మమత గారు, డిప్యూటీ మేయర్ సురేందర్ , పదవ డివిజన్ కార్పొరేటర్ రమేష్ బాబు, అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయ క్, మున్సిపల్ కమిషనర్ రామాం జనేయులు రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువత, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటేయండి.. అమిత్ షా



పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్ ప్రజలందరూ నిర్భయంగా ఓటేయాలని, అధికార టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాజధాని కోల్‌కతాలో బీజేపీ గురువారం నిర్వహించిన ర్యాలీలో షా ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికార టీఎంసీపై, సీఎం మమతా బెనర్జీపై కీలక వ్యాఖ్యలు చేశారు. టీఎంసీ గూండాలకు ఈసారి ఓటర్లు ఎవరూ భయపడవద్దని అమిత్ షా సూచించారు. "ఈసారి ఓటర్లకు భయం లేదు. బెంగాల్ ఓటర్లు ఓటు వేయకుండా ఏ గూండా అడ్డుకోలేడు. భయం లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. టీఎంసీని బంగాళాఖాతంలో కలపాలి. భవానిపూర్‌లో మార్పు కోరుకుంటున్నారా.. లేదా..? మీరు సువేందు అధికారికి ఓటు వేయాలి అని అడిగేందుకు ఇక్కడికి వచ్చాను. ఈసారి బెంగాల్‌లోనే కాకుండా.. మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానిపూర్‌లో కూడా మార్పు రాబోతుంది" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బెంగాల్ బీజేపీ అధ్యక్షుడైన సువేందు అధికారి మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానిపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. టీఎంసీ ప్రభుత్వాన్ని గద్దె దించడంతోపాటు మమత నియోజకవర్గంలోనే ఆమెను ఓడించాలనే లక్ష్యంతో బీజేపీ ఈ నిర్ణయం తీసుకుంది. గురువారం నాడు సువేందు అధికారి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి అమిత్ షా కూడా హాజరయ్యారు. ఆయన ఈ కార్యక్రమానికి హాజరుకావడం బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని, సువేందు అధికారి గెలుపునకు ఉపయోగపడుతుందని అక్కడి నేతలు అంటున్నారు. ఈ నియోజకవర్గాన్ని, మమత ఓటమిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ.. త్వరలో ఇక్కడ ప్రధాని మోదీతో కూడా ప్రచారం చేయించబోతుంది. పశ్చిమ బెంగాల్‌లో ఈ నెల 23, 29 తేదీల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి.

## హనుమంతుడి గుణాలు అందరికీ ఆదర్శనీయం



హైద్రాబాద్: చిక్కడపల్లిలోని ఆంజనేయ స్వామిని తెలంగాణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ దర్శించుకున్నారు. గురువారం హనుమాన్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆయన తన కుటుంబ సభ్యులతో ఆంజనేయుడి గుడిలో మొక్కులు చెల్లించుకున్నారు. హనుమంతుడు అంటే ధైర్యానికి, స్థైర్యానికి మారుపేరు అని, త్యాగానికి, సాహసానికి, ఎన్నికష్టలున్నా నమ్మిన వారి వెంట నడిచే ధీరుడని టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన జీవితం కోసం అందరికీ ఆంజనేయ స్వామి ఆదర్శనీయమని కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ బిజ్జి శత్రు రావు , యూత్ కాంగ్రెస్ నాయకుడు టిల్లు, టెంపుల్ కమిటీ చైర్మన్ జానకి సుధీర్ , మాజీ కార్పొరేటర్ జయేంద్ర బాబు సహా పార్టీ నాయకులు గుర్రం శంకర్ , అభిషేక్ బబ్లూ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మాపై బాధ్యత మరింతగా పెరిగింది...



హైద్రాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు కీలక సందేశం అందించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం (కాంగ్రెస్ ప్రభుత్వం) బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యిందని... రాష్ట్రంలోని ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా తమ ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. తాము పాలకులం కాదని... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు ప్రజలు ఆమోదం, మద్ధతు ప్రకటించారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన ఈ ఫలితాలు తమ బాధ్యతను మరింత పెంచాయని అన్నారు. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదని... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది తమ సంకల్పం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆ ఉద్దేశంతోనే ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. మార్చి 6 నుండి 99 రోజుల పాటు... గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగుతోందని తెలిపారు. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని సూచించారు. మహాలక్ష్మి - ఉచిత బస్సు సౌకర్యం, రూ. 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. "తెలంగాణ రైజింగ్ -- 2047" విజన్‌తో ఆర్థికంగానే కాకుండా, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నంబర్ వన్‌గా నిలపాలనేది తమ సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పేర్కొన్నారు. రేర్, ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నామని తెలిపారు. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలని చెప్పారు. ఈ 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదని... ఒక దీక్ష అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 4 కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలని... ఇదే తన కల అని... ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఇందుకు అందరి సహకారాన్ని కోరుకుంటున్నానని తెలిపారు.

# ఏప్రిల్ 10న రాజ్యసభ సభ్యుడిగా నితీష్ ప్రమాణం..



న్యూఢిల్లీ: బిహార్ సీఎంగా ఉన్న నితీష్ కుమార్ రాజ్యసభకు ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేయబోతున్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఈ నెల 10న ప్రమాణ స్వీకారం చేస్తారు. నితీష్ కుమార్‌తోపాటు కొత్తగా ఎన్నికైన సభ్యులందరూ అదే రోజు ప్రమాణ స్వీకారం చేస్తారు. రాజ్యసభలో ప్రమాణానికి ఈ నెల 9న నితీష్ ఢిల్లీ వెళ్తారు. ఏప్రిల్ 10న ప్రమాణం అనంతరం, ఏప్రిల్ 12న బిహార్ రాజధాని పాట్నాకు తిరిగొస్తారు. ఆ తర్వాత ఆయన తన సీఎం పదవికి రాజీనామా చేస్తారు. ఆలోపు కొత్త సీఎంను ఎన్నుకుంటారు. కొత్త సీఎం ఆధ్వర్యంలో బిహార్ నూతన ప్రభుత్వం ఈ నెల 14న కొలువుదీరే అవకాశం ఉంది. నితీష్ సీఎం పదవి నుంచి తప్పుకోనున్నప్పటికీ, ఆయన భద్రత విషయంలో మాత్రం రాజీపడటం లేదు. రాష్ట్ర హోం శాఖ ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. నితీష్ రాజ్యసభ ఎంపీ అయినప్పటికీ, ఆయనకు సీఎంలకు ఇచ్చే జడ్ం సెక్యూరిటీని కొనసాగించాలని నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై స్పెషల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదేశాలు జారీ అయ్యాయి. జేడీయూ చీఫ్‌గా ఉన్న నితీష్ తన సీఎం పదవికి రాజీనామా చేయడం ఆయన పార్టీ వర్గాల్లో కొంత గందరగోళానికి దారితీసింది. ఇక, నితీష్ తర్వాత ఎవరు సీఎం పదవి చేపడతారు అనే చర్చ కొనసాగుతోంది. ఈ విషయంలో ఎన్‌డీయే కూటమిగా ఉన్న ప్రభుత్వంలో బీజేపీ అభ్యర్థి సీఎం అవుతారని సమాచారం. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న సామ్రాట్ చౌదరి (బీజేపీ) సీఎం రేసులో ముందున్నారు. అలాగే, కేంద్ర మంత్రి నిత్యానందరాయ్ పేరు కూడా వినిపిస్తోంది. త్వరలో బీజేపీ కార్యనిర్వాహక సమావేశం అనంతరం సీఎంను ఎన్నుకునే అవకాశం ఉంది. కేంద్ర బీజేపీ నాయకుల సూచన మేరకే రాష్ట్రంలో నిర్ణయాలుంటాయి. బీజేపీ గతంలో ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉంది. 20 ఏళ్లుగా కూటమిలో ఉన్నా ఎప్పుడూ నేరుగా అధికారం చేపట్టలేదు. ఈసారి మాత్రం నితీష్ స్థానంలో బీజేపీ అభ్యర్థి సీఎం పదవి చేపట్టబోతున్నారు. ఇక, జేడీయూ కూడా వీలైనన్ని ఎక్కువ మంత్రి పదవులు దక్కించుకోవాలని చూస్తోంది.

# ఇంధన,గ్యాస్ సంక్షోభం లేదు



మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో, కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పొరుగు దేశానికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గురువారం (ఏప్రిల్ 2) పాకిస్థాన్ పేరు ప్రస్తావించకుండానే దానిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, పొరుగు దేశంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఎవరైనా భారతదేశంపై దుస్సాహసానికి పాల్పడవచ్చున్నారు. ఒకవేళ పాకిస్థాన్ అలా చేయడానికి సాహసిస్తే, భారతదేశం తీసుకునే చర్య అపూర్వమైనదిగా, నిర్ణయాత్మకమైనదిగా ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ దేశంలో ఇంధన లేదా గ్యాస్ సంక్షోభం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి ఇంధన సంక్షోభాన్ని అయినా ఎదుర్కోవడానికి భారతదేశం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. హోర్ముజ్ జలసంధి గుండా భారత నౌకాదళం ట్యాంకర్లను సురక్షితంగా రవాణా చేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావిస్తూ, భారతదేశ ప్రయోజనాలను కాపాడటానికి ప్రధానమంత్రి దౌత్య నైపుణ్యాలను ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు. "గత 11 ఏళ్లుగా, అంతర్గత భద్రత అయినా, బాహ్య శత్రువుల నుంచి రక్షణ అయినా, ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం జాతీయ భద్రతను బలోపేతం చేసింది" అని రక్షణ మంత్రి అన్నారు. "కేవలం ఉగ్రవాదం గురించే మాట్లాడుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పరిస్థితి ఎలా ఉండేదో గుర్తుందా? దేశంలో ఎక్కడో ఒకచోట ప్రతిరోజూ ఉగ్రవాద ఘటనలు, పలు నగరాల్లో బాంబు పేలుళ్లు జరిగేవి. కానీ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఉగ్రవాద ఘటనలను అరికట్టడమే కాకుండా, ఉగ్రవాదంపై నిర్ణయాత్మక చర్యలు కూడా తీసుకున్నాము." అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావిస్తూ, "ఉరి దాడి తర్వాత జరిపిన సర్జికల్ స్ట్రైక్ అయినా, పుల్వామా తర్వాత జరిపిన వైమానిక దాడి అయినా, లేదా పహల్గామ్ ఘటన తర్వాత ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సింధూర్ అయినా, ఉగ్రవాదంపై భారీ దాడిని ప్రారంభించాము." ఆయన అన్నారు.

దేశ టైమ్స్

## సంపాదకీయం

### ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 64 మంది పిల్లల్లో ఒక్కరు ఆటిజం రుగ్మత కలిగి ఉన్నారని ఐక్యరాజ్యసమితి గుర్తించింది....

ఆటిజం అనేది జీవితాంతం ఉండే ఒక నాడీ సంబంధిత రుగ్మత. పిల్లల్లో ఇది మొదటి మూడేండ్లలోపు సంభవిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 64 మంది పిల్లల్లో ఒక్కరు ఆటిజం రుగ్మత కలిగి ఉన్నారని ఐక్యరాజ్యసమితి గుర్తించింది. దాని వలన కలిగే దుష్ప్రభావాలను సమాజానికి తెలియచేసి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 2007 ఏప్రిల్ 2న అంతర్జాతీయ ఆటీజం అవేర్‌నెస్ దినోత్సవం జరపాలని నిర్ణయించింది. ఆటిజంను ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అని పిలుస్తారు. దీనితో బాధపడుతున్న పిల్లలు ఎదుర్కొనే సమస్యలను అర్థం చేసుకోవడం చాలా క్లిష్టమైనది. సామాజిక భద్రత పాటు పిల్లలకు భద్రత గౌరవం, సమాన అవకాశాలను కల్పించడం తల్లిదండ్రులకు చాలా కష్టంతో కూడుకున్నది.చిన్న పిల్లల్లో 18 నెలల వయస్సు ఉన్నప్పుడు పిల్లల్లో కనిపిస్తున్న లోపాలను గుర్తిస్తారు. మొదటగా పిల్లలు సాధారణంగానే కనిపిస్తున్నప్పటికీ క్రమేణా సామాజిక, భాషా నైపుణ్యాలను కోల్పోవడం వలన ఆటిజం లక్షణాలు తీవ్రంగా మారుతాయి. ఆర్టిజం కలిగిన పిల్లల సామర్థ్యాలు, అవసరాలు మారుతూ ఉంటూనే కాలక్రమేనా అభివృద్ధి చెందుతాయి. ఆటిజం రుగ్మత కలిగిన వారిలో కొద్దిమంది స్వతంత్రంగా జీవించగలుగుతున్నప్పటికీ మరికొద్ది మంది తీవ్రమైన వైకల్యానికి గురవుతారు. పర్యావరణంలో వస్తున్న మార్పులు ఆటిజం కలిగిన పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని అనేక స్టడీ రిపోర్ట్స్ వెల్లడిస్తున్నవి. తల్లిదండ్రులు తక్కువ వయస్సు ఉండడం, గర్భధారణ సమయంలో వాయు కాలుష్యానికి గురవడం, నెలలు నిండకముందే పిల్లలు పుట్టడం, తక్కువ బరువుతో పిల్లలు పుట్టడం వంటి సంఘటనలు ఆటిజం పెరుగుదలకు కారణమవుతున్నాయి.ప్రపంచవ్యాప్తంగా 2000 సంవత్సరం నుండి 2023 నాటికి 178 శాతం అటిజం ప్రాబల్యం పెరిగింది. మన దేశంలో ప్రస్తుతం కోటి ఎనభై లక్షల మంది ఆటిజంతో బాధపడుతున్నారని అంచనా. దేశంలో ప్రతి 66 మంది పిల్లలలో ఒక్కరికి ఆటిజం సమస్య ఉంది. వీరిలో నలభై శాతం మంది పిల్లలు మాట్లాడలేకపోతున్నారు. ఆటిజం బాలికల కంటే అబ్బాయిల్లో నాలుగురేట్లు ఎక్కువగా నిర్ధారణ అవుతుందని ప్రభుత్వ లెక్కలు. అటిజం ఉన్న పెద్దల్లో నలభై శాతం మంది జీతం పొందే ఉద్యోగాలు చేయలేకపోతున్నారు. ఆటిజం కలిగిన వారిలో మూడింట ఒక్కవంతు మందికి ఆందోళన ఉంటుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నవి. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ఆటిజంను కూడా అంగవైకల్యంగా గుర్తించింది. కానీ, నేటికీ వారికి వైకల్య ధృవీకరణ పత్రాలివ్వడం లేదు. నేషనల్ ట్రస్ట్ ద్వారా ఆటిజం, సెరిబ్రల్ పాల్సి, మానసిక వికలాంగుల సంక్షేమం కోసం నేషనల్ ట్రస్ట్ ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు ఐదు లక్షల మంది పిల్లలు ఆటిజంతో బాధపడుతున్నారు. వీరి గురించి ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు. రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థలు, ప్రయివేటు సంస్థలు ఆటిజం థెరపి కోసం ప్రత్యేక కేంద్రాలను నడుపుతున్నవి. రాష్ట్ర వ్యాపితంగా వందలాది ప్రయివేటు క్లినిక్స్,స్పెషల్ స్కూల్స్ నడుస్తున్నవి. ప్రయివేటు క్లినిక్స్ విచ్చల విడిగా నెలకు రూ.15వేల నుంచి రూ.50వేల ఫీజులు వసూలు చేస్తున్నాయి. ప్రయివేటు థెరపి సెంటర్స్, స్పెషల్ స్కూల్స్‌పై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలి.. సికింద్రాబాద్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ అఫ్ మెంటల్లి హ్యాండి క్యాపడ్ (ఎన్ఐఎంహెచ్) ఉంది.కానీ, అక్కడ సరిపడా సిబ్బంది, పరికరాలు లేదు. జిల్లాల నుండి ట్రీట్మెంట్ కోసం చంటి పిల్లలతో హైదరాబాద్‌కు రాకుండా ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో ఉచిత థెరపి సెంటర్స్ ప్రారంభించి, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మూడేళ్ల వయస్సు కలిగిన పిల్లలకు ఆటిజం పరీక్షలు నిర్వహించాలి.ఈ సమస్య కలిగిన పిల్లలకు ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆటిజం స్పెషలిస్ట్ డాక్టర్‌ను నియమించాలి. పుట్టిన పిల్లల్లో శరీరక, మానసిక వైకల్యాల లోపాలను గుర్తించి వాటిని నివరించడానికి రాష్ట్ర ప్రభుత్వం బాలభరోసా పథకాన్ని ప్రారంభించింది. దీన్ని పటిష్ట అమలునకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఆటిజం ఉన్న వ్యక్తులతో సహా ప్రజలందరికీ అత్యున్నత స్థాయి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందే హక్కు ఉంది. అయినప్పటికీ, ఆటిజం ఉన్న వ్యక్తులు తరచుగా కళంకం, వివక్షకు గురవుతారు.ఇందులో ఆరోగ్య సంరక్షణ, విద్య సమాజంలో భాగస్వామ్యం అవకాశాలను అన్యాయంగా నిరాకరిస్తోంది. ఆటిజం ఉన్నవారికి సాధారణ జనాభాకు ఉండే ఆరోగ్య సమస్యలే ఉంటాయి. అయితే, వీటికి అదనంగా, వారికి ఆటిజం లేదా ఇతర సహసంబంధిత ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అవసరాలు ఉండవచ్చు. శారీరక నిష్క్రియాత్మకత, సరైన ఆహారపు అలవాట్లు లేకపోవడం వంటి ప్రవర్తనాపరమైన ప్రమాద కారకాల కారణంగా, వారు దీర్ఘకాలిక అంటువ్యాధులు కాని వ్యాధుల బారిన పడటానికి ఎక్కువగా అవకాశం ఉంటుంది. అలాగే, వారు హింస, గాయాలు, దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది. అకాల మరణం చెందే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది.మిగతా జనాభా మాదిరిగానే, ఆటిజం ఉన్న వారికి కూడా సాధారణ ఆరోగ్య సంరక్షణ అవసరాల కోసం అందుబాటులో ఉండే ఆరోగ్య సేవలు అవసరం. వీటిలో ప్రోత్సాహక, నివారణ సేవలు, తీవ్రమైన, దీర్ఘకాలిక అనారోగ్యాలకు చికిత్స కూడా ఉంటాయి. అయినప్పటికీ, సాధారణ జనాభాతో పోలిస్తే ఆటిజం ఉన్నవారిలో తీరని ఆరోగ్య సంరక్షణ అవసరాల రేటు ఎక్కువగా ఉంది. మానవతా అత్యవసర పరిస్థితులలో కూడా వారు ఎక్కువగా ప్రభావితమవుతారు. ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు ఆటిజం గురించి సరైన, అవగాహన లేకపోవడం ఒక సాధారణ అడ్డంకిగా ఏర్పడుతుంది. ఆటిజంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక పాఠశాలు ఏర్పాటు చేసి తల్లిదండ్రులలో, సమాజంలో ఆటిజంపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

## 60 రోజుల పాటు గడ్డిమందుపై నిషేధం




హైదరాబాద్:రాష్ట్రంలో పారాక్వాట్ గడ్డి మందు అమ్మకాలను 60 రోజుల పాటు నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసిందనీ, నిబంధనలు ఉల్లంఘించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు. ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడిలపై రైతులను ప్రోత్సహిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమతి లేని హెచ్‌టీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోకుండా రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లో వ్యవసాయ, ఉద్యానశాఖ, ఆయిల్ ఫెడ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కలుపు నివారణ కోసం వాడే గడ్డిమందును క్షణికావేశంలో తాగి రాష్ట్రంలో ఇప్పటివరకు 1167 మరణించారని తెలిపారు.అది మనుషుల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర హాని కలిగిస్తోందనీ, ఈ నేపథ్యంలోనే పారాక్వాట్ గడ్డిమందు అమ్మకాలు, నిల్వలు, పంపిణీ, వినియోగంపై తక్షణ నిషేధం విధించామని తెలిపారు. ఆన్‌లైన్ అమ్మకాలపైనా గట్టి నిఘా పెట్టాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల 86 మండలాల్లో 31,504 ఎకరాల్లో ప్రాథమికంగా పంట నష్టం జరిగినట్టు అధికారులు నివేదించగా... పూర్తి వివరాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. జూన్, జులై నెలల వరకు యూరియా బఫర్ స్టాక్‌ను వీలైనంత అధికంగా ఉండేలా చూస్తే రైతులకు ఇబ్బంది రాదన్నారు.వ్యవసాయ యాంత్రీకరణలో రైతులకు నేరుగా లబ్ధి చేకూరేలా మార్చడానికి సాధ్యసాధ్యాలు పరిశీలించి, ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే రెండు నెలల్లో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామానికి చెందిన ఇద్దరు, ముగ్గురు యువకులకు నేల ఆరోగ్యంపై శిక్షణ ఇస్తామని తెలిపారు. శిక్షణ పొందిన స్వచ్ఛంద సేవకులు తమ గ్రామాల్లో కనీసం పది మంది రైతుల భూసార పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి సాయిల్ హెల్త్ వాలంటీర్లను ఎంపిక చేసి వారితో పాటు జిల్లా వ్యవసాయ అధికారులకు ఈ నెల ఆరు, ఏడు తేదీల్లో ఇక్రిశాట్‌లో శిక్షణ ఇస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కోకో నట్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు.ఆయిల్ ఫెడ్ సంస్థ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ ఫార్మ్ గరిమెళ్ళపాడులో ఆయిల్ పామ్ సెకండరీ నర్సరీ ఏర్పాటు చేయాలని ఆయిల్ ఫెడ్ అధికారులను ఆదేశించారు. ఇక్రిశాట్‌లోని వందెకరాల్లో సెంటర్ అఫ్ ఎక్స్ లెన్స్ ఆఫ్ ఆయిల్ పామ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. వికారాబాద్, నారాయణపేట జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని ఆదేశించారు. అప్పుడే కొడంగల్‌లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు వీలుంటుందని తెలిపారు. గద్వాల జిల్లా బీచ్‌పల్లిలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

## మీసేవ సేవలు ఇక ప్రియం

హైద్రాబాద్:తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, బిల్లు చెల్లింపుల కోసం వసూలు చేసే యూజర్ ఛార్జీలను భారీగా పెంచింది. ఈ మేరకు ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో కనిష్టంగా రూ. 35 ఉన్న సర్వీస్ ఛార్జీని ఇప్పుడు ఏకంగా రూ. 62కు పెంచారు. పెరిగిన ధరలు నేటి నుంచే (ఏప్రిల్ 1) అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. తాజా పెంపు ప్రకారం.. తక్షణమే లభించే ఏ–కేటగిరీ సర్టిఫికెట్ ప్రింట్ వంటి సేవలకు రూ. 62 వసూలు చేయనుండగా.. ఇన్‌కం, క్యాస్ట్, నివాస ధృవీకరణ పత్రాల వంటి బి–కేటగిరీ సేవలకు రూ. 80గా ధరను నిర్ణయించారు. వీటితో పాటు విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఆర్టీఏ సేవలు, ఇతర ప్రభుత్వ అప్లికేషన్లపై కూడా అదనపు భారం పడనుంది.ఇన్‌కం సర్టిఫికేట్‌కు గతంలో రూ.45 నుంచి రూ.55 ఉండగా.. తాజా సవరణల ప్రకారం రూ.80కి చేరింది. కుల ధ్రువీకరణ పత్రం గతంలో రూ.45 నుంచి 55 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. స్థానికత ధ్రువీకరణ పత్రం గతంలో రూ.45 నుంచి రూ.55 ఉండగా.. ప్రస్తుతం రూ.80కి పెంచారు. అదేవిధంగా జనన ధ్రువీకరణ పత్రం ప్రింట్ గతంలో రూ.40 నుంచి 45 ఉండగా.. తాజాగా రూ.62కు పెంచారు. దీంతో సాధారణంగా విద్యాసంస్థల్లో ప్రవేశాలకు, ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లకు అప్లయ్ చేసుకునే సమయంలో విద్యార్థులు క్యాస్ట్, ఇన్‌కం, నివాస ధ్రువీకరణ పత్రాలను విధిగా తీసుకోవాల్సి ఉంటుంది. తాజాగా ఈ మూడింటి ధరలను ఏకంగా 80 రూపాయలకు పెంచడం వల్ల మధ్యతరగతి, పేద వర్గాల విద్యార్థులపై ఆర్థిక భారం పడనుంది.కాగా, చాలా కాలంగా మీసేవ కేంద్రాల నిర్వాహకులు తమకు వచ్చే కమీషన్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పెరిగిన విద్యుత్బిల్లులు, ఇంటర్నెట్, సిబ్బంది ఖర్చుల దృష్ట్యా ఈ పెంపు అనివార్యమని మీసేవ కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ క్రమంలోనే తాజాగా ఛార్జీలు పెంచారు. అయితే ఛార్జీలను భారీగా పెంచటంపై సామాన్యులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ మీ–సేవ విధానానికి ప్రజల నుంచి భారీ ఆదరణ లభిస్తోంది. కేవలం ఒక వాట్సాప్ మెసేజ్‌తో 581 రకాల ప్రభుత్వ సేవలను పొందే వెసులుబాటును సర్కార్ కల్పించింది. 8096958096 నంబర్ ద్వారా 24 గంటల పాటు 10కి పైగా ప్రభుత్వ శాఖల సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచారు. రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ వంటి 10కి పైగా కీలక ప్రభుత్వ శాఖలకు చెందిన ధృవీకరణ పత్రాలు, బిల్లుల చెల్లింపులు వంటి సేవలు ఇందులో అందుబాటులో ఉన్నాయి. మీ–సేవ కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా తక్కువ సమయంలో పారదర్శకంగా సేవలు అందుతుండటంతో డిజిటల్ తెలంగాణ దిశగా ఇది ఒక కీలక అడుగుగా నిలిచింది.

## భద్రాది బ్యాంకు 1,030 కోట్ల టర్నోవర్



హైదరాబాద్,: భద్రాద్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఖమ్మం.. గత ఆర్థిక సంవత్సరానికి రూ.1,030 కోట్ల టర్న్ ఓవర్ సాధించింది. ఈ సందర్భంగా, హెడ్ ఆఫీస్‌లో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి మాట్లాడుతూ.. గత 29 సంవత్సరాలుగా స్థిరమైన, క్రమమైన అభివృద్ధిని సాధిస్తూ, ప్రతి సంవత్సరం వాటాదారులకు 18% డివిడెండ్స్ను నిరంతరం చెల్లిస్తూ, విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిందని, తెలంగాణ రాష్ట్రంలోని 8 జిల్లాల్లో 25 బ్రాంచ్లతో విస్తరించిన భద్రాది బ్యాంకు మార్చి 31 నాటికి రూ.1,030 కోట్ల టర్నోవర్ సాధించడం గర్వకారణమన్నారు. ఈ విజయానికి ప్రధాన కారణమైన మన బ్యాంక్ వాటాదారులు, ఖాతాదారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గత డైరెక్టర్లు వ్యవస్థాపక డైరెక్టర్లు గుర్రం ఉమా మహేశ్వర్ రావు, రేఖల భాస్కర్, మద్ది బాబు, అర్వపల్లి నిరంజన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ గొప్ప విజయానికి పునాది వేసిన చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు సన్నె ఉదయ ప్రతాప్, వేములపల్లి వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు దేవత రాజారావు, మద్ది పిచ్చయ్య, కాప్లిళవాయి జయప్రద, రాజ్ పురోహిత్ చెన్ సింగ్, రంగ నాగ శ్రీనివాస్, దారా జీవన్, సీఈఓ దాసరి వేణుగోపాల్, హెడ్డాఫీస్ సిబ్బంది, బ్రాంచ్ మేనేజర్లు, సిబ్బందికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## ఆస్తి పన్ను పెంపు ఉపసంహరించుకోవాలి..

హైద్రాబాద్: పట్టణాలలో ఆస్తి పన్ను పెంపు ఇప్పటికైనా ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు డిమాండ్ చేశారు. బాబూరావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి 2020వ సంవత్సరంలో, నాటి వైసిపి ప్రభుత్వం పట్టణాలలో అద్దె విలువ ఆధారిత ఇంటి పన్ను (ఆస్తి పన్ను) స్థానంలో ఆస్తి విలువ ఆధారిత పన్ను (క్యాపిటల్ వాల్యూ) విధానాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. చట్ట సవరణ (44/2020) చేసిందని, 2020లో జీవో నెంబర్ 198 విడుదల చేసిందని తెలిపారు. 2021-22 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఆనాడు ఉన్న పన్నుపై 15 శాతం పెంచుతున్నారు అని తెలిపారు. టిడిపి (ఙణా) ఆనాడు ప్రతిపక్షంలో ఉండి క్యాపిటల్ వాల్యూ విధానాన్ని వ్యతిరేకించిందని, ఈ విధానాన్ని సమీక్షిస్తామని హామీ ఇచ్చిందని, ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది అని గుర్తు చేశారు. పన్నులు తగ్గిస్తామని ప్రజాప్రతినిధులు మాట ఇచ్చారని తెలిపారు. రెండు సంవత్స రాలు గడుస్తున్నా క్యాపిటల్ వాల్యూ విధానం రద్దు కాలేదని చెప్పారు. పన్నుల పెంపు ఆగలేదని అన్నారు. వైసిపి బాటలోనే కూటమి ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఇంటి పన్ను పెంచుతున్నదని ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలలో ఇంటి పన్ను రెట్టింపు అయ్యిందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్నుల డిమాండ్ నోటీసులు కొద్ది రోజుల్లో విడుదలవుతాయని తెలిపారు. గత శాసనసభ సమావేశాల్లో ఆస్తి పన్ను పెంపుపై చర్చ జరిగినా ప్రభుత్వం నోరు మెదపటం లేదు అని అన్నారు. మళ్లీ ఈ సంవత్సరం కూడా ఇంటి పన్ను పెంపుకు రంగం సిద్ధమయ్యిందన్నారు. 2021వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం పెరిగిన పన్నుపై 15 శాతం పెంచడం వలన దాదాపు ఇప్పటికే పన్ను పెంపు 30శాతానికి చేరిందని, ఇదేవిధంగా పెంపుదల కొనసాగితే 2029 నాటికి పన్ను పెంపు 45శాతానికి చేరుతుందన్నారు. రాష్ట్రంలోని 123 నగరాలు, పట్టణాల్లో ఉన్న ఆస్తి పన్ను డిమాండ్ 2021లో రూ.2450 కోట్లు కాగా నేడు రూ.3900 కోట్లకు చేరుకున్నదన్నారు.ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తమ ఆదాయం కోసం ఆస్తి విలువలను పెంచి, అధిక రిజిస్ట్రేషన్ చార్జీలను వసూలు చేస్తున్నదన్నారు. ఆస్తి విలువలను ప్రభుత్వం పెంచడం వలన, దాని ఆధారంగా ఇంటి పన్ను నిరంతరం, ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంటుందని, దీనికి అంతం లేదు అని చెప్పారు. ఇళ్ల పట్టాలు లేని పేదల ఇళ్లను అక్రమ నిర్మాణాలుగా ముద్ర వేసి, పెంచిన పన్నుపై 100శాతం ప్రతి సంవత్సరం అధికంగా పెనాల్టీ వసూలు చేయటం దుర్మార్గమన్నారు. తక్షణమే ఆస్తి పన్ను పెంపు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## 15 నుంచి రైతు భరోసా జమ

హైద్రాబాద్: తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ భారీ శుభవార్త అందించింది. రైతు భరోసా పథకంపై కీలక ప్రకటన చేసింది. రేవంత్ ప్రభుత్వం ఇటీవల యాసంగి సీజన్కు సంబంధించిన తొలి విడత రైతు భరోసా నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. తొలి విడతగా లబ్దిదారులందరి బ్యాంకు ఖాతాల్లో రూ.6 వేల చొప్పున తొలి ఎకరానికి జమ చేసింది. కొత్తగా వ్యవసాయ భూములు కొనుగోలు చేసి పట్టాదారు పాస్ బుక్లు పొందిన రైతులకు కూడా రైతు భరోసా అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరికి ఏప్రిల్ 15 నుండి నుంచి నిధులు జమ చేయాలని అధికారులు నిర్ణయంచారు.రాష్ట్రంలో కొత్తగా పాస్బుక్ పొందిన 85 వేల మంది రైతులు ఉండగా వీరిలో 62 వేల మంది రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. వ్యవసాయశాఖ అధికారులు ఈ దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఈ అన్నదాతలు రైతు భరోసాకు అర్హత కలిగి ఉన్నారా.. లేదా అనే విషయంలో తనిఖీలు అనంతరం నిర్ధారణ చేపట్టి లబ్దిదారుల జాబితాలో చేర్చనుంది. 10 రోజుల్లో అర్హుల జాబితాను అధికారులు విడుదల చేయనున్నారు. అర్హత పొందినవారికి ఏప్రిల్ 15 నుంచి 20 తేది మధ్యలో రైతు భరోసా విడుదల చేయనున్నారు.యాసంగి సీజన్ లో మొత్తం రూ.9 వేల కోట్లను రైతులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత వానాకాలం సీజన్లో లబ్ది పొందిన రైతులందరికీ ఈ సారి కూడా అందిస్తోంది. ఎవరికి ఎలాంటి కొతలు విధించలేదు. గత ఏడాది ఖరీఫ్ సీజన్లో 69.39 లక్షల మంది రైతులకు రూ.8,744 కోట్లను విడుదల చేసింది. అప్పట్లో 9 రోజుల్లో నే రైతులందరి ఖాతాల్లో వేసింది. తొలి రోజు ఎకరం భూమి ఉన్న రైతులకు మొదలుపెట్టి 9 రోజుల్లో అందరికీ జమ చేసింది. అయితే ఈ సారి నిధుల విడుదలకు సంబంధించి కొత్త మార్గదర్శకాలను పాటిస్తోంది. ఎన్ని ఎకరాల భూమి ఉన్నా తొలి ఎకరానికి తొలి విడతలో జమ చేసింది. దీంతో ఒకేసారి అందరికీ లబ్ది చేకూరినట్లయింది.

# కాజల్ ఇలా అయిపోయిందేంటి?



ఒకప్పుడు టాలీవుడ్లో ఒక వెలుగు వెలిగిన కథానాయిక కాజల్ అగర్వాల్. తనతో పాటు అనుష్క శెట్టి, తమన్నా, సమంత లాంటి అగ్ర కథానాయికలు ఉన్నా.. తమిళం నుంచి త్రిష, నయనతార లాంటి వాళ్ల నుంచి పోటీ ఉన్నా.. తట్టుకుని టాప్‌లో కొనసాగింది కాజల్. తెలుగులో మాత్రమే కాక.. తమిళంలోనూ ఆమె టాప్ స్టార్లతో సినిమాలు చేసింది. హిందీలోనూ అడపాదడపా కొన్ని పెద్ద చిత్రాల్లో నటించింది. ఐతే హీరోయిన్ల కెరీర్ మరీ సుదీర్ఘంగా ఉండదన్న సంగతి తెలిసిందే. ఉన్నంతలో బాగానే కెరీర్‌ను పొడిగించుకోగలిగిన కాజల్‌కు ఈ మధ్య అవకాశాలు బాగా తగ్గిపోయాయి. అయినా సరే.. కాజల్‌ను ఆరాధించే అభిమానుల సంఖ్య తక్కువేమీ కాదు. ఆమెను వాళ్లందరూ ఉన్నత స్థాయిలోనే చూడాలనుకుంటారు. అలాంటి వాళ్లను నిరాశపరుస్తూ ఒక ఈవెంట్లో పాల్గొనడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. కాజల్ అగర్వాల్ తాజాగా ఒక మండీ హోటల్ ఓపెనింగ్‌కు వెళ్లింది. దానికి సోషల్ మీడియాలో పాపులర్ అయిన ఉప్పల్ బాలు సైతం గెస్ట్‌గా వచ్చాడు. అతడితో కలిసి కాజల్ ఒక రీల్ చేసింది. అందులో బాలు ఏం చెబుతుంటే అది చేసింది కాజల్. ఆమెను కలవడం గురించి ఎగ్జైట్ అవుతూ ఉప్పల్ బాలు పెట్టిన వీడియో వైరల్ అవుతోంది. కాజల్ రేంజ్ ఏంటి.. ఇలాంటి కార్యక్రమాలకు వెళ్లడమేంటి.. వ్యూస్ కోసం వెంపర్లాడే బాలు లాంటి వాళ్లను ఎంగేజ్ చేస్తూ వీడియో చేయడం ఏంటి అని చందమామ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో వాపోతున్నారు. ఈ వీడియోలో కాజల్ లుక్ కూడా ఏమంత గొప్పగా లేదు. ఒక సాధారణ అమ్మాయిలా కనిపించింది. దీంతో ఈ ఎవర్ గ్రీన్ బ్యూటీకి ఏమైంది అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. కాజల్‌కు ఇప్పుడు అవకాశాలు తగ్గి ఉండొచ్చు కానీ.. తన రేంజ్ వేరని.. ఆ స్థాయిని మెయింటైన్ చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ ఫీడ్ బ్యాక్‌ను ఆమె ఎంతమేర తీసుకుంటుందో చూడాలి.

# తెలంగాణపై క్యాన్సర్ పంజా



తెలంగాణలో క్యాన్సర్ మహమ్మారి చాపకింద నీరులా వేగంగా విస్తరిస్తోంది. క్యాన్సర్ బాధితుల సంఖ్య ప్రతి ఏడాది వేలల్లో పెరుగుతున్నా.. ముందస్తు పరీక్షల పట్ల ప్రజల్లో అవగాహన లోపించడం ఆందోళన కలిగిస్తోంది. దీనిపై తెలంగాణ క్యాన్సర్ బర్డెన్ ప్రొఫైల్-2026 పేరుతో ఐసీఎంఆర్ విడుదల చేసిన తాజా నివేదిక దిగ్భ్రాంతికర నిజాలను వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్నాయని నివేదికలో తెలిపారు. ప్రతి ఏటా వేల సంఖ్యలో కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయని.. అయినా వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించే స్క్రీనింగ్ పరీక్షల రేటు మాత్రం అత్యల్పంగా ఉందన్నారు. నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో 30-49 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న మహిళల్లో కనీసం 4 శాతం మంది కూడా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవడం లేదు. ఇది వేలాది మంది ప్రాణాలను ముప్పులోకి నెడుతోంది. మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపించే రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ రేటు కేవలం 0.3 శాతంగానే ఉందని నివేదిక వెల్లడించింది. అలాగే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు 3.3 శాతం, నోటి క్యాన్సర్ పరీక్షలు 2.5 శాతం మంది మహిళలు మాత్రమే చేయించుకుంటున్నారు. పురుషుల్లో కేవలం 2.6 శాతం మంది మాత్రమే నోటి క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నారు. నిమ్స్‌తో పాటు మరో 10 హాస్పిటల్స్ నుంచి సేకరించిన గణాంకాల ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. 2026 చివరి నాటికి తెలంగాణలో కొత్తగా 46,762 క్యాన్సర్ కేసులు నమోదవుతాయని అంచనా. ఇందులో పురుషులు 21,252 మంది కాగా.. మహిళలు 25,510 మంది ఉన్నారు. 2030 నాటికి ఈ సంఖ్య ఏడాదికి 47,314కు చేరుతుందని అంచనా వేస్తున్నారు. ఇక గడిచిన దశాబ్ద కాలంలో క్యాన్సర్ కేసుల సంఖ్య 30 శాతం పెరిగింది. 2015లో 40,177గా ఉన్న కేసులు, 2024 నాటికి 52,334 కు చేరడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మహిళల్లో ప్రతి లక్ష మంది జనాభాకు 183.8 మంది క్యాన్సర్ బారిన పడుతుండగా.. పురుషుల్లో ఈ రేటు 141.9గా ఉంది. రాష్ట్రంలో నమోదవుతున్న క్యాన్సర్లలో పొగాకు వాడకం వల్ల వచ్చే కేసులే ఎక్కువగా ఉన్నాయి. పురుషుల్లో 58.8 శాతం, మహిళల్లో 29.7 శాతం క్యాన్సర్లు పొగాకు వల్లే వస్తున్నాయి. ముఖ్యంగా నోటి క్యాన్సర్, ఊపిరితిత్తులు, గొంతు క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయి. దీనికి తోడు ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులు కూడా క్యాన్సర్ ముప్పును పెంచుతున్నాయి. మహిళల్లో పీసీఓడీ, హార్మోన్ల సమస్యలు కూడా క్యాన్సర్‌కు దారితీస్తున్నాయి. ముందస్తు పరీక్షలు చేయించుకోకపోవడం వల్లే చాలా మంది రోగులు వ్యాధి ముదిరిన తర్వాత ఆస్పత్రులకు వస్తున్నారని వీబీజీ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్లు పేర్కొంటున్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేసే అవకాశం ఉన్నప్పటికీ.. ఆలస్యం కావటం వల్ల చికిత్స క్లిష్టతరంగా మారుతోందన్నారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా స్క్రీనింగ్ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని.. పొగాకు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కొత్త పెన్షన్ల పై తీపి కబురు

హైద్రాబాద్: రాష్ట్రంలో కొత్త పెన్షన్ల కోసం సుదీర్ఘ కాలంగా వేచి చూస్తున్న నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కొత్తగా రెండు లక్షల మందికి 'చేయూత' పథకం కింద పింఛన్లను మంజూరు చేసేందుకు కసరత్తు పూర్తి చేసింది. బడ్జెట్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రకటించిన విధంగా, ఈ కొత్త పింఛన్ల పంపిణీ ప్రక్రియను జూన్ 2వ తేదీ (తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం) నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే దీనికి సంబంధించిన మార్గదర్శకాలు ఖరారయ్యాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే లక్ష మందికి కొత్తగా పింఛన్లు ఇచ్చామని, ఇప్పుడు మరో రెండు లక్షల మందిని ఈ జాబితాలో చేర్చడం ద్వారా సామాజిక భద్రతను మరింత బలోపేతం చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కొత్త పెన్షన్ల కోసం దాదాపు 12 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రజావాణి, గ్రామసభలు మరియు ఇతర వేదికల ద్వారా వచ్చిన ఈ భారీ దరఖాస్తులను పరిశీలించడం అధికార యంత్రాంగానికి ఒక సవాల్‌గా మారింది. వీటిలో కేవలం వృద్ధాప్య పింఛన్ల కోసమే 4 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 2 లక్షల కోటా కోసం ఇప్పుడు జిల్లాల వారీగా దరఖాస్తుల వడపోత కార్యక్రమం ప్రారంభమైంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అత్యంత అర్హులైన వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతున్నారు. కేవలం అర్హత ఉన్న వారికే ఈ లబ్ధి చేకూరాలని, ఎక్కడా రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరగాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. పింఛన్ల తొలగింపుపై వస్తున్న విమర్శలపై ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా క్లారిటీ ఇచ్చింది. అర్హులైన ఎవరి పింఛన్నూ తొలగించడం లేదని, కేవలం మరణించిన వారు మరియు నిబంధనలకు విరుద్ధంగా పింఛన్ పొందుతున్న అనర్హులను మాత్రమే జాబితా నుంచి తొలగిస్తున్నట్లు వివరించింది. ఇలా తొలగించిన స్థానాల్లో కూడా కొత్త వారికి అవకాశం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. బడ్జెట్‌లో ఇప్పటికే ఈ పథకానికి అవసరమైన నిధులను కేటాయించడంతో ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రతి నెలా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని లక్షలాది వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగుల కుటుంబాల్లో కొత్త వెలుగులు నిండనున్నాయి.

# అనిల్ యానిమేషన్ మూవీ భవిష్యత్ కోసమా



టాలీవుడ్ లో రాజమౌళి తర్వాత అసలు ఫ్లాపే లేని దర్శకుడు అనిల్ రావిపూడి. ఇద్దరినీ పోల్చడం సబబు కాకపోయినా ఇండస్ట్రీలో మాట్లాడేది, డిమాండ్ సృష్టించేది సక్సెసే కాబట్టి ఇద్దరినీ ఒక వరసలో చూడాల్సి ఉంటుంది. మన శంకరవరప్రసాద్ గారు బ్లాక్ బస్టర్ ఆనందంలో ఉన్న అనిల్ త్వరలోనే వెంకటేష్ -- కళ్యాణ్ రామ్ ప్రాజెక్టుని సెట్స్ పైకి తీసుకెళ్లబోతున్న సంగతి తెలిసిందే. స్క్రిప్ట్ పనులు చివరి దశకు వచ్చాయని సమాచారం. ఒక షాకింగ్ అప్డేట్ ఏంటంటే అనిల్ రావిపూడి త్వరలో ఒక యానిమేషన్ ప్రాజెక్టు మీద వర్క్ చేయబోతున్నారట. జన నాయకుడు, టాక్సిక్, కేడి ది డెవిల్, చిరంజీవి -- బాబీ సినిమాల నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో ఇది రూపొందుతుందని ఇన్ సైడ్ టాక్. ఇంకా అధికారిక ప్రకటన రాలేదు కానీ పనులైతే మొదలవ్వొచ్చని అంటున్నారు. కాకపోతే అనిల్ రెగ్యులర్ స్టైల్ లో ఫాస్ట్ గా అవ్వదు. ఓ రెండు సంవత్సరాలు టైం పట్టొచ్చని టాక్. కెరీర్ ఇంత దివ్యంగా ఉన్న టైంలో యానిమేషన్ ఎందుకనే అనుమానం సహజం. దానికి సమాధానం భవిష్యత్తు విజన్ అని చెప్పొచ్చు. రాబోయే రోజుల్లో టెక్నాలజీ, విజువల్ ఎఫెక్ట్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రాఫిక్స్ మొదలైనవి మూవీ మేకింగ్ లో కీలక పాత్ర పోషించనున్నాయి. ఆర్టిస్టులే లేకుండా కేవలం యానిమేషన్ తో తీసిన మహావతార్ నరసింహ ఎంత బ్లాక్ బస్టర్ అయ్యిందో చూశాం. అవతార్ లో మనం చూసేది సగం నిజం, సగం విజువల్ మాయ. ఈ నేపథ్యంలో అనిల్ రావిపూడి ఇందులో కూడా ఒక ప్రయత్నం చేసి చూద్దాం అనుకుని ఉండొచ్చు. యానిమేషన్ లో పరిమితులు హద్దులు ఉండవు. మనకు కావాల్సింది రావాల్సిన రీతిలో చక్కగా రాబట్టుకోవచ్చు. సరైన టీమ్ దొరకాలి అంతే. ముఖ్యంగా సూపర్ హీరోల కథలు, లార్జర్ థాన్ లైఫ్ స్టోరీలకు ఇది చాలా బాగుంటుంది. అందుకే అనిల్ రావిపూడి ఇది కూడా ట్రై చేద్దామని అనుకుని ఉండొచ్చు. కెవిఎన్ అంటే మేకింగ్ పరంగా ఎలాంటి రాజీ ఉండదు. అధికారిక ప్రకటన రాలేదు కాబట్టి ప్రస్తుతానికి ఇది హాట్ టాపిక్ గానే చూడాలి. నిజమైతే మాత్రం ఈ జానర్ లో అడుగు పెడుతున్న టయర్ 1 దర్శకుడిగా అనిల్ రావిపూడి పేరు ప్రత్యేకంగా నిలిచిపోతుంది. అలాని తన రెగ్యులర్ స్టయిల్ సినిమాలు పక్కన పెడతాడని అనుకోలేం. ఆ అవసరం రాదు కూడా. చక్కగా బాలన్స్ చేసుకోవచ్చు. తనకు సంబంధించి ఏదైనా న్యూస్ వస్తే వెంటనే స్పందించే అనిల్ మరిప్పుడు ఈ యానిమేషన్ టాక్ గురించి ఏమంటారో చూద్దాం.

# మా పంటలు ఎండుతుంటే విద్యుత్ ఎలా తీస్తారు?



హైద్రాబాద్: శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు కనిష్ట స్థాయికి చేరుకున్నా.. ఏపీ ప్రభుత్వం అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. తెలంగాణ నీళ్లు దోచుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇవాళ గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడిన ఆయన.. ఏపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. చంద్రబాబు సర్కార్ బరితెగించి నీటిని దోచుకుంటోందని ఆరోపించారు. తెలంగాణలోని ఖమ్మం, నల్గొండ, పాలమూరు జిల్లాల్లో సాగునీరు అందక పంటలు ఎండిపోతుంటే.. ఏపీ ప్రభుత్వం కనీసం తాగడానికి కూడా నీళు లేకుండా విద్యుత్ ఉత్పత్తి పేరిట నీటిని తరలించడం అన్యాయమని ఫైరయ్యారు. జలాశయంలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలనే స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2012లో కూడా ఇలాగే అక్రమంగా నీటిని తరలించుకుపోయారని.. తాము ధర్నాకు దిగే వరకు ఆ దోపిడీ ఆగలేదని మంత్రి జూపల్లి విమర్శించారు. నాడు ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించగా.. అక్రమ నీటి తరలింపును ఆపాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే పంథాను అనుసరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శ్రీశైలం నీటిలో తెలంగాణకు 64 శాతం వాటా ఉందని.. దక్షిణ తెలంగాణ రైతాంగం హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని జూపల్లి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. 'మీరేమైనా చదువురాని వాళ్లా? జీవోలు స్పష్టంగా ఉన్నాక ఇంకా సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఏముంది?' అంటూ ఏపీ అధికారుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ఎప్పుడో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుంటే.. ఏపీ ప్రభుత్వం మాత్రం చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తోందని ఫైరయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రీశైలంలో నీటి దోపిడీని పట్టించుకోకపోవటం వల్లే ఏపీ ప్రభుత్వం ఇప్పుడు అలుసుగా తీసుకుంటోందని విమర్శించారు. ఏపీ ప్రభుత్వం తన అక్రమాలను తక్షణమే నిలిపివేయాలని లేదంటే తెలంగాణ ప్రభుత్వం, రైతులు, కాంగ్రెస్ పార్టీ సమిష్టిగా పోరాటం చేస్తామని జూపల్లి హెచ్చరించారు. రెండు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులు ఇంకా పూర్తిస్థాయిలో జరగలేదని.. ఈ క్రమంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. తమ నీటి వాటాను కాపాడుకోవడానికి ఎంతటి పోరాటానికైనా సిద్ధమని ఏపీ ప్రభుత్వానికి తేల్చి చెప్పారు. ఇప్పటికైనా ఏపీ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలని లేదంట తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి జూపల్లి కృష్ణారావు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# వాస్క్యులర్ న్యూరోసర్జరీపై వర్క్‌షాప్

హైదరాబాద్, : న్యూరో సర్జరీ రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులను అందిపుచ్చుకుంటూ, శస్త్రచికిత్సా నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో రెనోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూరోలాజికల్ సైన్సెస్ (రిన్స్), బంజారా హిల్స్, హైదరాబాద్, పాన్ రీసెర్చ్ ఫౌండేషన్, సెరెబ్రోవాస్క్యులర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సీవీఎస్ఐ) సంయుక్తంగా మూడవ ఎడిషన్ వర్క్‌షాప్ రాజేంద్రనగర్‌లోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. పి.వి. నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ 'స్కిల్ ట్రైనింగ్ అండ్ హ్యాండ్స్ ఆన్ వర్క్ షాప్ ఆన్ వాస్క్యులర్ న్యూరోసర్జరీ' శిక్షణ ఏప్రిల్ 1, 2 తేదీల్లో కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి ప్యాట్రన్లుగా సీనియర్ న్యూరోసర్జన్, నిమ్స్ మాజీ డైరెక్టర్, డా. డి. రాజా రెడ్డి; సీనియర్ న్యూరోసర్జన్, డా. ఐ. దినకర్ వ్యవహరించారు. ముఖ్య అతిథిగా పీవీఎన్ఆర్టీవీయూ వైస్-చాన్సలర్, ఛైర్మన్, ప్రొ. జ్ఞాన ప్రకాశ్ ఎం హాజరై ప్రారంభించారు. విశిష్ట అతిథులుగా సీనియర్ న్యూరోసర్జన్, డా. ఐప్ చెరియన్, డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్, పీవీఎన్ఆర్టీవీయూ, డా. ఎం. ఉదయ కుమార్, అసోసియేట్ డీన్, పీవీఎన్ఆర్టీవీయూ, డా. డి. మాధురి; రిజిస్ట్రార్, పీవీఎన్ఆర్టీవీయూ, డా. ఏ. శరత్ చంద్ర హాజరయ్యారు. దేశవ్యాప్తం గా ఉన్న 60 మందికి పైగా న్యూరోసర్జన్లు, ఫెలోలు, రెసిడెంట్లు పాల్గొంటున్నారు. డా. సయ్యద్ అమీర్ బాషా పస్పాలా, కోర్స్ డైరెక్టర్, క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్, న్యూరో మాడ్యులేషన్ స్పెషలిస్ట్, రెనోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూరో లాజికల్ సైన్సెస్ (రిన్స్) మాట్లాడుతూ.. ఈ వర్క్‌షాప్ ఉద్దేశం శస్త్రచికిత్సా ఆవిష్కరణలు, సాంకేతిక నైపుణ్యాభివృద్ధి, బహుళ విభాగాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడమే అని చెప్పా రు. డా. టీ.వి. రామకృష్ణమూర్తి, కోర్స్ డైరెక్టర్, క్లినికల్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ మాట్లాడుతూ.. ప్రతి శిక్షణా మాడ్యూల్‌ను నిర్మాణాత్మకంగా, దశలవారీ (స్టెప్-బై-స్టెప్) మార్గదర్శకంతో రూపొందించామని చెప్పారు.

# విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్

హైద్రాబాద్: తెలంగాణలోని కోట్లాది మంది గృహ విద్యుత్ వినియోగదారులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గృహ అవసరాలకు వాడే విద్యుత్ ఛార్జీలను పెంచడం లేదని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి స్పష్టం చేసింది. గత కొంతకాలంగా విద్యుత్ ఛార్జీలు పెరుగుతాయని వస్తున్న ఊహాగానాలకు తెరదించుతూ, సామాన్య మరియు మధ్యతరగతి ప్రజలపై అదనపు భారం పడకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. గృహ వినియోగదారులకు పాత టారిఫ్ రేట్లే వర్తిస్తాయని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది కుటుంబాలకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అధికార వర్గాలు వెల్లడించాయి. గృహ వినియోగదారులకు ఊరట లభించినప్పటికీ, నాన్-డొమెస్టిక్ వినియోగదారులపై మాత్రం స్వల్ప భారం పడనుంది. పీక్ అవర్స్ (ఎక్కువ డిమాండ్ ఉండే సమయం)లో విద్యుత్ వినియోగాన్ని నియంత్రించేందుకు వర్తించే Time of Day ఛార్జీలను యూనిట్‌కు రూ. 1 నుండి రూ. 1.50కి పెంచుతూ మండలి నిర్ణయం తీసుకుంది. అంటే, నిర్దేశిత సమయాల్లో విద్యుత్ వాడే వ్యాపార సంస్థలు, పరిశ్రమలు ఇప్పుడు అదనంగా 50 పైసలు చెల్లించాల్సి ఉంటుంది. విద్యుత్ గ్రిడ్‌పై ఒత్తిడిని తగ్గించేందుకు మరియు లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ సవరణ చేసినట్లు అధికారులు వివరించారు. విద్యుత్ ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన లేదా తీవ్రంగా గాయపడిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకుంది. కరెంట్ షాక్ కారణంగా మరణించిన వారికి అందించే ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ. 5 లక్షల నుండి రూ. 8 లక్షలకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఉన్న పరిహారం కుటుంబ అవసరాలకు సరిపోవడం లేదని భావించిన సర్కార్, ఈ పెంపు ద్వారా బాధిత కుటుంబాలకు మరింత భరోసా కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయం పట్ల వినియోగదారుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. ఉచిత విద్యుత్ పథకాల అమలుతో పాటు ఇలాంటి సంక్షేమ చర్యలు చేపట్టడం గమనార్హం.

# భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

హైదరాబాద్ : బంగారం, వెండి ధరలు గురువారం భారీగా దిగివచ్చాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఇవాళ 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధరపై రూ. 1,400 తగ్గి రూ. 1,38,800కి చేరింది. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటుపై రూ. 1,530 పతనమై రూ. 1,51,420 పలుకుతోంది. కేజీ వెండిపై ఏకంగా రూ. 10,000 తగ్గింది. దీంతో కిలో వెండి ధర రూ. 2,55,000కు చేరింది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ఇవే ధరలు ఉండనున్నాయి.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రానివ్వొద్దు



అలంపూర్ : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సం బంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అలంపూర్ పట్టణ కేం ద్రంలో లో పర్యటించారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయంలో పలువురు అధికారు లతో సమావేశమై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు అధిక ధరలు చెల్లించి ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఇసుక కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వం నుంచి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం కావాలని, ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సెన్సస్ పై ఇప్పటికే జిల్లాలో కార్యకలాపాలు మొదలయ్యాయని, సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకా రం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు గది, ఇతర పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం అలంపూర్ మున్సిపల్ కార్మికులు తమకు పెండింగ్ లో ఉన్న జీతాలను ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అలంపూర్ లోని నిర్మాణంలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.

# మన భద్రతకు మనమే బాధ్యత తీసుకోవాలి



మహబూబ్ నగర్ : ప్రయాణం చేసే సమయంలో మన భద్రత కోసం మనమే బాధ్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. జాతీయ రహదారి44పై రాజాపూర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం నేపథ్యంలో రోడ్డు డైవర్షన్లపై ఎస్పి డి జానకి భద్రతా సూచనలు చేశారు. ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా రహదారిపై వాహన రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో డైవర్షన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. డైవర్షన్ ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు, సిగ్నల్ లైట్లు, బ్యారికేడ్లు మరియు ఇతర సూచికలను స్పష్టంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రయాణికులు, వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా డైవర్షన్ మార్గాలను సురక్షితంగా, సౌకర్యవంతంగా రూపొందించాలని, అలాగే ఫ్లైఓవర్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంస్థకు ఎస్పీ ఆదేశించారు. ప్రయాణం లోను కూడా ప్రతి ఒక్కరు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, రాజాపూర్ ఎస్ఐ రాజశేఖర్, కాంట్రాక్టర్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం

న్యూఢిల్లీ: భారత్‌పై ఇరాన్ సుప్రీం లీడర్‌కు ఇండియాలో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి ప్రశంసలు కురిపించారు. నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయమని కొనియాడారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లఖ్‌నవూలో దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ సంతాప సభలో అబ్దుల్ మజీద్ పాల్గొన్నారు. ఈ క్రమంలో విలేకరులలో మాట్లాడుతూ భారతీయులకు కృతజ్ఞతలు తెలిపారు. దివంగత ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ బదుగుల పక్షాన నిలిచారని అబ్దుల్ మజీద్ హకీం వ్యాఖ్యానించారు. అయతుల్లా ఖమేనీ సంతాప సభకు భారత ప్రజలు స్వేచ్ఛతో వచ్చారని తెలిపారు. ఈ ప్రజలను ఎవరూ బలవంతం చేయలేదన్నారు. ఇది నమ్మకానికి, మానవత్వానికి, నైతికతకు భారత్ నిలయమని తెలియజేస్తుందని అభిప్రాయపడ్డారు. ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. ఈ దాడులే పశ్చిమాసియా సంఘర్షణకు దారితీశాయి. అయితే అయతొల్లా అలీ ఖమేనీ మృతికి వ్యతిరేకంగా భారత్‌లోని పలు ప్రాంతాల్లో షియా ముస్లింలు నిరసనలు చేపట్టారు. ఈ క్రమంలో అమెరికా, ఇజ్రాయెల్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాజాగా యూపీలోని లఖ్‌నవూలో అయతొల్లా ఖమేనీ సంతాప సభను ఏర్పాటు చేయగా, అందులో ఇరాన్ సుప్రీం లీడర్‌కు భారత్‌లో ప్రతినిధి అబ్దుల్ మజీద్ హకీం ఇలాహి పాల్గొన్నారు. ఈ క్రమంలో భారత్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు, పశ్చిమాసియాలో యుద్ధం అంతకంతకూ తీవ్రతరమవుతోంది. ఈ నేపథ్యంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ కీలక ప్రకటన చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో దెబ్బతిన్న మౌలిక సదుపాయాలను తిరిగి పునరుద్ధరించడానికి నడుం బిగించాలని కోరారు. తమ దేశంపై అమెరికా- ఇజ్రాయెల్ అకారణంగా దాడులు చేస్తున్నాయని ఆరోపించారు. అలాగే ఆ రెండు దేశాలు ఇరాన్‌పై కొనసాగిస్తున్న నీచమైన, దురాక్రమణ దాడులపై మండిపడ్డారు. ఇస్లామిక్ రిపబ్లిక్ డే సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మొజ్తబా ఖమేనీ సందేశం ఇచ్చారు. దీన్ని ఇరాన్ ప్రభుత్వ రంగ మీడియాలో ప్రసారం చేశారు. యూఎస్- ఇజ్రాయెల్ దాడుల కారణంగా ఇరాన్‌లో మౌలిక సదుపాయాలతో పాటు పర్యావరణం కూడా దెబ్బతిందని మొజ్తబా ఖమేనీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశ అంతర్గత అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. అభివృద్ధిని విస్తరించడం, ఇరాన్ ఉజ్వల భవిష్యత్తుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అంతకుముందు జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్‌తో యుద్ధం గురించి అమెరికా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రానున్న రెండు, మూడు వారాల్లో ఇరాన్‌పై భీకర దాడులు చేయనున్నట్లు ప్రకటించారు. ఇరాన్ కీలక నాయకత్వం అంతమైందని చెప్పారు. ఆ దేశ నేవీ, ఎయిర్‌ఫోర్స్ తుడిచిపెట్టుకుపోయాయని వెల్లడించారు. ఇరాన్ తమతో ఒప్పందానికి రావాలని, లేకపోతే ఆ దేశాన్ని రాతియుగానికి తీసుకెళ్తామని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగే పరిస్థితి లేదని, ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ కొనసాగుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై నిర్దేశించుకున్న అన్ని లక్ష్యాలను పూర్తి చేసే దిశగా తాము ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. యుద్ధంలో ఇరాన్ భారీగా నష్టపోయిందని, వారి సైనిక సామర్థ్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయని చెప్పారు. ఇరాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు వీల్లేదని అన్నారు. ఇరాన్ చమురును లక్ష్యంగా చేసుకొని ఇప్పటివరకు తాము దాడి చేయలేదని తెలిపారు. కానీ, అవసరమైతే తాము వాటిని కూడా లక్ష్యంగా చేసుకుంటామన్నారు. అమెరికా భద్రత కోసమే ఈ ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీని ప్రారంభించామని, యూఎస్‌ను అంతం చేయాలని ఇరాన్ కోరుకుంటోందని విమర్శించారు.

# ఏడాదిలో రూ.40 వేల కోట్లకుపైగా మద్యం అమ్మకాలు..



హైద్రాబాద్: తెలంగాణలో మద్యం ఆదాయం ఏటికేడాది సరికొత్త రికార్డులను అధిగమిస్తోంది. ఈ నేపథ్యంలోనే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదాయం సమకూరింది. మద్యం అమ్మకాలతోపాటు.. బార్లు, వైన్స్‌ల టెండర్లు, మద్యం దుకాణాల ఫీజుల రూపంలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఆదాయం గణనీయంగా పెరిగినట్లు తాజా గణాంకాలు వెల్లడిస్తున్నాయి. దీంతో తెలంగాణ ఏర్పాటు తర్వాత ఒక్క ఏడాదిలోనే ఎక్సైజ్ శాఖ ఆదాయం రూ.44 వేల కోట్ల మార్కు దాటడం గమనార్హం. ఈ ఆర్థిక ఏడాదిలో రాష్ట్రంలో ఏకంగా రూ.40,209 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ శాఖ లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 2,620 ఏ-4 మద్యం దుకాణాలకు అప్లికేషన్ల రూపంలోనే ఆబ్కారీ శాఖకు రూ.2,869 కోట్లు వచ్చాయి. ఇక మద్యం దుకాణాల రెంటల్ ఫీజుల ద్వారా మరో రూ.1,771 కోట్లు.. 1,214 బార్ల ద్వారా ఇంకో రూ.549 కోట్ల ఆదాయం వచ్చి చేరింది. దీంతో 2025-26 ఆర్థిక ఏడాదిలో ఎక్సైజ్ శాఖ ఖజానాకు మొత్తంగా రూ.44,557 కోట్లు ఆదాయం సమకూరింది. మరోవైపు.. గతేడాది కంటే ఈసారి మద్యం విక్రయాలు రూ.2,700 కోట్లకు పైగా అధికంగా జరిగాయి. మొత్తంగా గతేడాదిలో 7 శాతం లిక్కర్ సేల్స్ పెరిగినట్లు లెక్కల ద్వారా తెలుస్తోంది. ఇందులో మొత్తంగా 382.91 లక్షల కేస్‌ల లిక్కర్.. 387.34 లక్షల కేస్‌ల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇక అత్యధికంగా డిసెంబరు నెలలో రూ.5,051 కోట్ల మేర లిక్కర్ సేల్స్ జరగ్గా.. అత్యల్పంగా అక్టోబరు నెలలో రూ.2,709 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయి. ఇక అంతకుముందు ఆర్థిక సంవత్సరం 2024-25తో పోల్చితే రాష్ట్రంలో బీర్ల అమ్మకాల్లో 9 శాతం తగ్గుదల నమోదైంది. అదే సమయంలో లిక్కర్ అమ్మకాలు మాత్రం భారీగా పెరిగాయి. 2018-19లో రాష్ట్రంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.20,859 కోట్ల ఆదాయం రాగా.. అది 2025-26 ఆర్థిక ఏడాది నాటికి రూ.44 వేల కోట్లు దాటడం గమనార్హం. 2024-25 ఏడాదిలో మొత్తంగా రూ.37,487 కోట్ల మద్యం అమ్మకాలు జరగ్గా.. అది ఈ ఏడాది మరింత పెరిగింది. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 2015-16 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ.12,706 కోట్ల మద్యం అమ్మకాలు మాత్రమే జరగ్గా.. 2025-26 వచ్చే సరికి రూ.40 వేల కోట్లు దాటాయి. అంటే మద్యంపై వచ్చే ఆదాయం సుమారు 3 రెట్లు పెరిగింది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు.. డిసెంబర్ 31 కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో 2025 డిసెంబరు నెలలో మద్యం ఏరులై పారి.. అత్యధిక ఆదాయం వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# ఆటిజంపై అవగాహన అవసరం

హైదరాబాద్, : ఏటా ఏప్రిల్ 2న ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవంను ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో 2008 నుంచి నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రి కూడా ఈ ఉద్యమంలో భాగస్వామ్యమయింది. ఆటిజం పట్ల అవగాహన ఉంటే అనేక పిల్లల జీవితాల్లో మార్పు సాధ్యమవుతుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, సమాజం కలిసి పనిచేస్తే ఈ పిల్లల భవిష్యత్తు కొత్త దిశలో సాగుతుందని డా. ప్రభ్ జోత్ కౌర్ (హెచ్ఓడి అండ్ కన్సల్టెంట్ పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్, కిమ్స్ కడల్స్, సికిం ద్రాబాద్) చెపుతున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది ఒక జీవితకాల న్యూరో డెవలప్మెంటల్ పరిస్థితి. ప్రపంచవ్యాప్తంగా సిడిసి నివేదికల ప్రకారం ప్రతి 36 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం గుర్తించబడుతోంది. భారతదేశంలో ఖచ్చిత గణాంకాలు లేకపోయినా, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అధ్యయనాల ప్రకారం నగర ప్రాంతాల్లో ప్రతి 100 మంది పిల్లల్లో ఒకరికి ఈ లక్షణాలు కనిపిస్తున్నాయి. స్పెక్ట్రమ్ అనే పదం కారణంగా ప్రతి పిల్లవాడు వేరు వేరు లక్షణాలతో ఉంటారు. చిన్న వయసులోనే కొన్ని సంకేతాలను గుర్తిస్తారు. కంటి కలయిక తగ్గ డం, ఒకే వస్తువుపై ఎక్కువగా దృష్టి పెట్టడం, రోజువారీ మార్పులను తట్టుకోలేక తీవ్రంగా స్పందించడం, మాటలు ఆలస్యంగా రావ డం లేదా వచ్చిన మాటలు తిరిగి కోల్పోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. చేతులు ఊపడం, వస్తువులను వరుసగా పెట్టడం, శబ్దాలు లేదా వెలుతురు పట్ల అధిక సున్నితత్వం వంటి ప్రవర్తనలు కూడా సూచనలుగా ఉండవచ్చు. టీకాలు ఆటిజానికి కారణమవుతాయని చెప్పే అభిప్రాయాలు పూర్తిగా తప్పు. ఇది జన్యు, మెదడు అభివృద్ధి సంబంధిత అంశాల కలయిక వల్ల ఏర్పడుతుంది. ఆటిజం ఉన్న పిల్లల్లో ప్రత్యేక ప్రతిభలు కూడా కనిపిస్తాయి. గణితం, సంగీతం, కళలు వంటి రంగాల్లో అద్భుతమైన నైపుణ్యం ఉండవచ్చు. సరైన ప్రోత్సా హం ఉంటే వారు గొప్ప విజయాలు సాధించగలరు. కిమ్స్ కడల్స్‌లో మేము ఆధునిక, శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తున్నాం. డెవలప్మెంటల్ హిస్టరీ, ప్లే-బేస్డ్ అబ్జర్వేషన్, ఏడిఓఎస్ వంటి పరికరాలతో ఖచ్చితమైన నిర్ధారణ చేస్తాము. ఆపై వ్యక్తిగత థెరపీ ప్రణాళిక రూపొందిస్తాము. ఏబిఏ థెరపీ, స్పీచ్ థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ వంటి చికిత్సలు పిల్లల అభివృద్ధికి సహాయపడతాయి' అని తెలిపారు.

# వరంగల్ హైవే ప్రయాణికులకు గుడ్‌న్యూస్

హైద్రాబాద్: హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి తీపి కబురు. ఇక ప్రయాణం మరింత సాఫీగా సాగనుంది. బీబీనగర్ ఎయిమ్స్ వద్ద నిరంతరం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఈ హైవేపై కొత్తగా ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మించేందుకు సిద్ధమైంది. రూ. 98.26 కోట్ల అంచనా వ్యయంతో 690 మీటర్ల పొడవు గల ఆరు వరుసల ఎలివేటెడ్ ఫ్లైఓవర్‌ను నిర్మించనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎయిమ్స్ ప్రధాన, అత్యవసర ద్వారాలను కలుపుతూ 1.70 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణ, కొత్త సర్వీస్ రోడ్లు, ఆధునిక లైటింగ్, భద్రతా సౌకర్యాలను కల్పించనున్నారు. జాతీయ రహదారి 163 పరిధిలోని బీబీనగర్ ఎయిమ్స్ ప్రాంతంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని 'బ్లాక్‌స్పాట్'గా గుర్తించింది. ప్రయాణికులు, రోగుల సౌకర్యార్థం ఆరు వరుసల భారీ ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణానికి ఎన్‌హెచ్ఏఐ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సుమారు 98.26 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఈ ఫ్లైఓవర్ 690 మీటర్ల పొడవుతో.. 23 స్పాన్లతో నిర్మించనున్నారు. కేవలం ఫ్లై ఓవర్ మాత్రమే కాకుండా.. ఎయిమ్స్ ఆసుపత్రికి వచ్చే అంబులెన్సులు, రోగుల వాహనాల కోసం ప్రత్యేకంగా పనులు చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 1.70 కిలోమీటర్ల మేర రహదారిని విస్తరించడమే కాకుండా.. రోడ్డుకు ఇరువైపులా 1.48 కిలోమీటర్ల పొడవైన కొత్త సర్వీస్ రోడ్లను నిర్మించనున్నారు. దీనివల్ల హైవేపై వెళ్లే వాహనాలు, హాస్పిటల్‌కి వచ్చే వాహనాల మధ్య ట్రాఫిక్ చిక్కులు ఉండవు. అదనంగా.. ఆధునిక హైవే లైటింగ్, బస్సు షెల్టర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, పాదచారుల కోసం ఫుట్‌పాత్‌లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఆరు కల్వర్టుల పునర్నిర్మాణం కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా ఉంటుంది. ఈ నిర్మాణం పూర్తయితే వరంగల్ హైవేపై ప్రయాణం సులభతరం కావడమే కాకుండా.. ఎయిమ్స్ ఆసుపత్రికి అత్యవసర సమయాల్లో చేరుకోవడం మరింత వేగవంతం అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# వేసవి వడగాలుల నష్టాల నియంత్రణకు చర్యలు



సిరిసిల్ల : వేసవి వడగాలుల నష్టాల నియం త్రణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజలకు దాహార్తి తీర్చేందు కు చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం వేసవి వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జగ్రత్తల పై వైద్యఆరోగ్య, అగ్నిమాపక, అటవీ, కార్మిక, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో అధికారులో సమీక్షించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్‌లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ వేసవికాలంలో వడగాలుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజ లకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆశా కార్యకర్త నుంచి జిల్లాస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అం దుబాటులో ఉండాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్త వహించాల ని సూచించారు. ఏమైనా మరమ్మతు ఉంటే ముందస్తుగానే చేయించాలని ఆదే శించారు. మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాలు, బస్టాండ్లు, జనాల రద్దీ ఉండే ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదే శించారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు తాగడం,గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాలులు వచ్చే సమయంలో ఇంట్లోనే ఉండటం వంటి వివిధ అం శాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఉపాధిహామీ పనులు, ధాన్యం కొను గోలు కేంద్రాల వద్ద నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ పాకెట్లు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో మంటలు వ్యాపించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. మూగ జీవాల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని, అన్ని గ్రామాల్లో నీటి తొట్ల నిర్వహణ పక్కాగా ఉండేలా చూడాలని, వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోశాలపై పశు వైద్య, సంవర్ధక శాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటి సంరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి బాలమణి, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, వైద్యాధికారి డాక్టర్ రజిత, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, డీఆర్డీవో గీత తదితరులు పాల్గొన్నారు.

# అధిక వడ్డీ ఆశచూపి 30 కోట్లు వసూలు




హైద్రాబాద్: నెలకు భారీ వడ్డీ ఆశ చూపిస్తూ పెట్టుబడిదారులను వలలో వేసి కోట్ల రూపాయలు కాజేసిన ముగ్గురు మోసగాళ్లను నాగోల్ పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు. సుమారు 290 మంది నుంచి రూ.30 కోట్ల వరకు వసూలు చేసి మోసానికి పాల్పడిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పెట్టుబడుల పేరుతో ప్రజలను ఆకర్షించి భారీ ఆర్థిక మోసానికి పాల్పడిన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నాగోల్ సీఐ మహమ్మద్ మక్బూల్ జాన్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ పరిధిలోని బండ్ల గూడ ఆనంద్ నగర్కు చెందిన కిచ్చ వీరభద్రరావు(51) తన భార్య రాజ్యలక్ష్మి, సహాయ కుడు వెంకట దుర్గాప్రసాద్తో కలిసి నాగోల్ డివిజన్లోని కో-ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, రోడ్ నెంబర్ 13లో 2024 జూన్లో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని వీరభద్ర ట్రేడింగ్ పేరుతో కార్యాలయం ప్రారంభించారు. ఈ సంస్థలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టినవారికి నెలకు రూ.10 వేల చొప్పున వడ్డీ చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ప్రజలు ఆకర్షితులయ్యారు. ఈ క్రమంలో సుమారు 290 మంది వినియోగదారులు రూ.30 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. మొదట్లో కొంతమందికి వడ్డీ చెల్లిస్తూ నమ్మకం కల్పించిన నిందితులు, 2025 మే నెలలో గుర్గాంలో వీరభద్రరావుపై సైబర్ క్రైమ్ కేసు నమోదు కావడంతో ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు. అప్పుల భారం తో రూ.30 కోట్లలో రూ.15 కోట్లు మాత్రమే తిరిగి చెల్లించి, మిగతా రూ.15 కోట్ల చెల్లింపులను నిలిపివేశారు. దీంతో మోసపో యామ ని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు.

# ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం

వరంగల్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రజా ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ, కాజీపేట మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో సంక్షేమం అంటే పథకాల ప్రకటన కాదని, ప్రజల ముందే వారి చేతుల్లో నేరుగా సహాయం అందించడం అని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించే విధంగా ప్రభుత్వం కట్టిబడి ఉందని, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యం అని తెలిపారు. అంతేకాకుండా రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ, కాజీపేట తహసిల్దార్లు గుజ్జుల రవీందర్ రెడ్డి, రాజు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలి, మామిండ్ల రాజు, పోతుల శ్రీమాన్, వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ఏనుకొంటి నాగరాజు, పలు డివిజన్ అధ్యక్షులు ఎనుకుంటి పున్నం చందర్, తాళ్లపల్లి సుధాకర్, తడుక సుమన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పిట్టల వంశీ, మిడిదొడ్డి శేఖర్, అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుతిరుగుడు పంట సేకరణకు ఏర్పాట్లు

సిరిసిల్ల : పొద్దు తిరుగుడు పంటను సేకరణకు అన్నిఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదేశించారు. సిరిసిల్ల సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మార్క్‌ఫెడ్, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులతో పొద్దు పంట సేకరణపై సమీ క్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో పొద్దుతిరుగుడు పంట 1700 ఎకరాల్లో సాగు చేశారని వెల్లడించారు. ఈ పంట కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. కొనుగోలు కోసం కావాల్సిన సామగ్రి, వేయింగ్ యంత్రాలు అన్ని ముందస్తుగానే సిద్ధం చేసుకోవాలని సూచిం చారు. క్వింటాల్ పొద్దు తిరుగుడుకు రూ.7721 మద్దతు ధర ఉందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతులు దీర్ఘకాలం పాటు ఆదాయం వచ్చే ఆయిల్‌పామ్ సాగు చేయాలని సూచించారు. దీంతో అధిక దిగుబడి, ఆదాయం వస్తుందని తెలిపారు. సన్న రకం ధాన్యం పండించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. మద్దతు ధర, బోనస్ ఇతర లాభాలను రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మార్క్‌ఫెడ్ డీఎం హబీబ్, సహకార శాఖ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by SAYED PASHA Printed at MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State,
Published From: MUSKAN PRINTERS, H.No. 5-12-391/1/1, Srinivas Colony BTS Nalgonda, Dist. Nalgonda. Pin-508001, Telangana State.
Editor: SAYED PASHA, RNI No. RNI NO. TEITEL 2010/34557, Cell: 9849758280